**DISTRICT COMMON EXAMINATION BOARD**
**ANNUAL EXAMINATIONS – APRIL – 2012**

# First Language – TELUGU

**Class: VIII]** **(Max. Marks:100)** **[Time: 2 ½ Hrs.**

---

## I. పఠనావగాహన – భావవ్యక్తీకరణ: 20 మార్కులు

**అ) ఈ క్రింది పద్యమును చదివి, ఆ క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

కొడుకుల్ బుట్టరటంచు నేడ్తు రవివేకుల్ జీవన భ్రాంతులై;
కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రున కనేకుల్? వారిచే నేగతుల్
వడసెన్? పుత్రులు లేని యా శుకునకున్ వాటిల్లెనే దుర్గతుల్?
చెడునే మోక్షపదంబపుత్రకునకున్ శ్రీ కాళహస్తీశ్వరా?

**ప్రశ్నలు:** **5 x 1 = 5**

1. ఈ పద్యం ఏ శతకంలోనిది?
2. అవివేకులు ఏమని ఏడ్చుచుందురు?
3. పద్యంలో పుత్రులు లేనివాడు ఎవరు?
4. కౌరవేంద్రుడు అనగా ఎవరు?
5. ఈ పద్యమును రచించినది ఎవరు?

**ఆ) ఈ క్రింది గద్యాన్ని చదివి, ఐదు ప్రశ్నలు రాయండి.** **5 x 2 = 10**

ఉమామహేశ్వరం శ్రీశైలానికి ఉత్తర ద్వారంగా ప్రసిద్ధి చెందింది. ఇది అచ్చంపేట మండలం రంగాపురానికి దక్షిణంగా మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ కొండ వంపు తిరిగి దానిపై అర్ధకోశం పొడవుగా ఒకదానిపై ఒకటి రెండు దరులు ఉన్నవి. మొదటి దరిపై రెండవదరి ఇరవై అడుగుల ఎత్తుపై ఉన్నది. క్రింద దరి విశాలంగా ఉండగా పైది అయిదడుగుల వెడల్పు మాత్రమే ఉంది. ఇరుకుగా ఉంటుంది. ఈ దరులలో వేర్వేరు పేర్లతో జలధారలున్నాయి. వీటి క్రింద లింగ ప్రతిష్ఠలుండుట విశేషం.

**ఇ) ఈ క్రింది పేరాను చదివి, దీనిని సరళమైన వాక్యాలతో మీ సొంతమాటలలో వ్రాయండి.** **5**

ఇటు సంస్కృతాంధ్రాంగ్ల భాషలలోను, అటు ఉరుదు, అరబీ, పారసీ భాషలలోను వైదుష్యం గల వారవడంచే వారు ఏ అంశంపై వ్రాసినా వారి రచనలలో ఇతర అంశములపై వ్రాసినవన్నీ ఒక ఎత్తు-

సాహిత్య పరిశోధనాత్మక రచనలు ఒక ఎత్తు. కొమర్రాజు లక్ష్మణరావు, మల్లంపల్లి సోమశేఖర శర్మ, మానవల్లి రామకృష్ణ కవి, వేటూరి ప్రభాకరశాస్త్రి మున్నగు మహనీయుల కోవకు చెందిన పరిశోధనాగ్రగణ్యులు రెడ్డిగారు.

**II. స్వీయరచన – వ్యవహార రూపాలు: 50 మార్కులు**

**అ) ఈ క్రింది పద్యం వ్రాసి, దాని భావాన్ని వ్రాయండి. 10**

వరమునఁ బుట్టితిన్ ..................................

..............................................................

..............................................................

.....................బ్రశస్తికినెక్కిన దాననెంతయున్.

**ఆ) 'మతిహీనుడు' కథను ఎనిమిది వాక్యములలో వ్రాయండి. 8**

**ఇ) 'చల్దులారగించుట' పాఠం ద్వారా కృష్ణుడు, అతని స్నేహితులు మధ్య సంభాషణను వ్రాయండి. 8**

గోపబాలురు : ఓ కృష్ణా! మధ్యాహ్నామైనట్లుంది!

కృష్ణుడు : ఔను, మనమందరం భోజనం చేసే సమయమైంది.

గోపబాలురు : ........................................................................

కృష్ణుడు : ........................................................................

గోపబాలురు : ........................................................................

కృష్ణుడు : ........................................................................

గోపబాలురు : ........................................................................

కృష్ణుడు : ........................................................................

గోపబాలురు : ........................................................................

కృష్ణుడు : ........................................................................

**ఈ) పర్యావరణాన్ని కాపాడటానికి నీవు ఇచ్చే సూచనలు ఏవి? 8**

**ఉ) ఈ క్రింది వానిలో ఏదేని ఒకదానిని గురించి వ్యాసం వ్రాయండి.** **8**

1. సర్ ఆర్థర్ కాటన్

2. తెనాలి రామకృష్ణ

**ఊ) మీ గ్రామ సమస్యలు వివరిస్తూ, కలెక్టరుగారికి లేఖ వ్రాయండి.** **8**

**III. పదజాలాభివృద్ధి – వాక్యరచన:** **15 మార్కులు**

**అ) ఈ క్రింది పదాలతో సొంతవాక్యములు వ్రాయండి.** **4 x 1 = 4**

1. ప్రశస్తి =

2. బుద్ధిబలం =

3. ప్రదర్శనం =

4. ఋణం =

**ఆ) ఈ క్రింద గీతగీచిన పదానికి వికృతి పదం వ్రాస్తూ, వాక్యం మరల పూర్తిగా వ్రాయండి.** **2 x 1 = 2**

1. గర్గుడు దుర్గపై భక్తి కలిగియున్నాడు.

2. అంధుల విద్యకై బ్రెయిల్ కృషి చేశాడు.

**ఇ) ఈ క్రింద గీతగీచిన పదానికి రెండు పర్యాయపదాలు వ్రాయండి.** **2 x 1 = 2**

చెరువులో పువ్వులు ఉన్నాయి.

**ఈ) ఈ క్రింద గీతగీచిన పదానికి రెండు నానార్థాలు వ్రాయండి.** **2 x 1 = 2**

అమ్మ దర్శనం సర్వపాపహరం.

**ఉ) ఈ క్రింది జాతీయాలను సొంతమాటలలో వివరించండి.** **3 x 1 = 3**

1. అందాలబరిణ

2. ఆరితేరు

3. వ్రతభంగం

**ఊ) ఈ క్రింది వాక్యాలను చదివి, గీతగీచిన పదానికి వ్యతిరేకపదం వ్రాసి, వాక్యం తిరిగి వ్రాయండి.** **2 x 1 = 2**

1. వివేకి ఏమీ చేయలేడు.

2. నా మిత్రుడు విచారంగా ఉన్నాడు.

**IV. భాషాంశాలు – వాక్యరచన:** **15 మార్కులు**

**అ) ఈ క్రింది వాక్యాలను కలిపి వ్రాయండి.** **4 x 1 = 4**

1. లీల మాట్లాడుతున్నది. లీల తింటున్నది.
2. రాము ఇంటికి వచ్చాడు. రాము అన్నం తిన్నాడు.
3. అతడు బాగా చదివాడు. అతనికి మార్కులు రాలేదు.
4. శోభన పాడుచున్నది. శోభన నాట్యం చేస్తున్నది.

**ఆ) ఈ క్రింది వాక్యాలను చీమ మాట్లాడుతున్నట్లుగా వ్రాయండి.** **2**

మావారు చాలా మంచివారు. ఏ చెడు అలవాటు లేదు. నేనన్నా పిల్లలన్నా ఆయనకు చాలా ఇష్టం.

**ఇ) ఈ క్రింది ఖాళీలను సరైన విభక్తులతో పూరించండి.** **4 x ½ = 2**

1. మావూరి__________ దేవాలయం కలదు.
2. నా బహుమతి అతని__________ ఇచ్చాను.
3. గురువుల__________ జ్ఞానం సంపాదించబడుతుంది.
4. గొప్పవారి__________ తెలుసుకొనుట ముఖ్యం.

**ఈ) ఈ క్రింది పదాలను విడదీసి, సంధికార్యం తెల్పండి.** **2 x 1 = 2**

1. తిరుమలేశ
2. ఇట్లనియె

**ఉ) ఈ క్రింది పద్యపాదానికి గురులఘువులు గుర్తించి, గణవిభజన చేయండి.** **2**

పేదల రక్తమాంసములఁ బెంపు వహించి దయా సుధారసా.

**ఊ) ఈ క్రింది వానిలో ఒక అలంకారానికి లక్షణం వ్రాయండి.** **2**

1. ఉపమాలంకారం
2. అతిశయోక్త్యలంకారము

**ఋ) ఈ క్రింది సమాస పదానికి విగ్రహవాక్యం వ్రాయండి.** **1**

తల్లిదండ్రులు

- ***K. Prabha Rani***